వినాయకా వీడ్కోలిక

జిల్లా వ్యాప్తంగా ఘనంగా గణనాథుడి నిమజ్జనం ఆటపాటలతో సాగిన శోభాయాత్ర

రాజాపేట : దూదివెంకటాపురంలో వినాయకుడి వద్ద ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య పూజలు

భువనగిరి పట్టణ పరిధి రాయగిరిలోని అనాథ వృద్ధాశ్రమంలో గణేశ్ నిమజ్జనం

భూదాన్‌పోచంపల్లి : భీమనపల్లిలో గణేషుడికి పూజలు

ఆత్మకూరు(ఎం) : శివాలయంలోని వినాయక విగ్రహం వద్ద పూజలు చేస్తున్న మహిళా భక్తులు

మోత్కూరు మండలం పనకబండలో వినాయక నిమజ్జన శోభాయాత్ర

చౌటుప్పల్ : కొయ్యలగూడెంలో గణపతి లడ్డూతో సుర్కంటి నాగరాజురెడ్డి, తదితరులు

భువనగిరి సంజీవ్‌నగర్‌లోని ఫ్యామిలీ యూత్ ఆధ్వర్యంలో గణేషుడి శోభాయాత్ర

భువనగిరిలో గణేశ్ శోభాయాత్రలో కళాకారుల ప్రదర్శనలు

మోత్కూరు మండలం దాచారంలో లక్షా నూట పదహారు రూపాయలకు వేలం పాడి లడ్డూ దక్కించుకున్న అండెం రాజిరెడ్డి దంపతులు

మోత్కూరు, సెప్టెంబర్ 16: మోత్కూరు మున్సిపాలిటీ, మండలంలోని పరిసర గ్రామాల్లో గణనాథుడి నిమజ్జనోత్సవం సోమవారం వైభవంగా కొనసాగింది. డప్పు డప్పుళ్లు, కోలాటాలు, డీజే పాటల హోరుతో యువకుల నృత్యాలు మధ్య శోభాయాత్ర సాగింది. మోత్కూరులోని మినీట్యాంకు బండ్ పెద్ద చెరువు వద్ద గణనాథులను నిమజ్జనం చేశారు. ఎస్ఐ నాగరాజు నేతృత్వంలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. మండలంలోని దాచారంలో రెడ్డి యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకుడి లడ్డూను గ్రామానికి చెందిన అండెం రజితా రాజిరెడ్డి లక్షా నూట పదహారు రూపాయలకు వేలం పాటలో దక్కించుకున్నారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పొన్నెబోయిన రమేశ్‌తో పాటు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

గణపతి లడ్డూ రూ.1,35,116

చౌటుప్పల్ రూరల్ : చౌటుప్పల్ మండలంలోని కొయ్యలగూడెంలో రామాలయంవద్ద ప్రతిష్ఠించిన వినాయకుడి మండపం వద్ద సోమవారం నిర్వహించిన వేలంలో లడ్డూను 1,35,116 రూపాయలకు సుర్కంటి నాగరాజురెడ్డి దక్కించుకున్నారు. మండలంలో ఇప్పటికి ఇదే అత్యధిక ధర కావడం విశేషం.

దూదివెంకటాపురంలో ప్రభుత్వ విప్ పూజలు

రాజాపేట : మండలంలోని దూదివెంకటాపురంలో వినాయక మండపం వద్ద సోమవారం ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు. యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధాహేమేందర్‌గౌడ్, మదర్‌డెయిరీ డైరెక్టర్ కల్లెపల్లి శ్రీశైలం, మాజీ ఎంపీపీ శ్రీశైలం, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నెమిలె మహేందర్‌గౌడ్, ఎస్ఐ ఉపేందర్‌యాదవ్ ఉన్నారు.

ఆత్మకూరు(ఎం) : మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయకుని విగ్రహాల వద్ద భక్తులు సోమవారం పూజలు నిర్వహించారు. అన్నదానాలు చేశారు.

ఆలేరు టౌన్ : ఆలేరు పట్టణ కేంద్రంలోని శివాలయంలో ఏర్పాటు చేసిన గణనాథుని శోభాయాత్ర సోమవారంవైభవంగా నిర్వహించారు. అనంతరం నిమజ్జనం చేశారు. వేదాటి సత్యనారాయణ, చింతకింది రామాంజం, పులగం భాస్కర్, సంతోష్, చందు, ఉపేందర్, లింగం, శ్రీను, వినయ్, మురారి, పాల్గొన్నారు.

భువనగిరి కలెక్టరేట్ : భువనగిరి పట్టణ పరిధిలోని రాయగిరి సహృదయ అనాథ వృద్ధాశ్రమంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహ శోభాయాత్ర సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆశ్రమ కోఆర్డినేటర్లు నజీర్‌మియా, అకీమ్ పర్వేజ్, సల్మాయాసీన్, మేడబోయిన మహేశ్, గట్టయ్య ఆశ్రమ సిబ్బంది శ్రీకాంత్, దొరబాబు, బబ్లూ పాల్గొన్నారు.

గణేశ్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన సీపీ

బీబీనగర్ :బీబీనగర్ పెద్ద చెరువు వద్ద గణేశ్ నిమజ్జనాన్ని సోమవారం రాచకొండ సీపీ జి.సుధీర్‌బాబు, డీసీపీ రాజేశ్‌చంద్ర పర్యవేక్షించారు. ఆయన వెంట అడిషనల్ డీసీపీ సీహెచ్ లక్ష్మీనారాయణ, ఏసీపీ రవికిరణ్ రెడ్డి, సీఐ ప్రభాకర్‌రెడ్డి, ఎస్ఐ ఎన్.రమేశ్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

భూదాన్ పోచంపల్లి : మండలంలోని భీమనపల్లిలో గణేశ్ విగ్రహం వద్ద సోమవారం నాయకుడు సామ మధుసూదన్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నాయకులు సామ మధుసూదన్‌రెడ్డి, రాజిరెడ్డిని శాలువాతో సత్కరించారు. నాయకులు చింతల శ్రీశైలం, తోట శ్రీనివాస్, సంతోష్‌యాదవ్, బందెల ఆనంద్, తోట బాబు పాల్గొన్నారు.

బీబీనగర్ చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న రాచకొండ సీపీ సుధీర్‌బాబు

ఆలేరులో శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు

యాదగిరిగుట్టలో వైభవంగా తిరుకల్యాణోత్సవం

లక్ష్మీనరసింహ స్వామి నిత్య తిరుకల్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట, సెప్టెంబర్16 : యాదగిరిగుట్ట ప్రధానాలయంలో లక్ష్మీనరసింహ స్వామి నిత్య తిరుకల్యాణోత్సవం వైభవంగా సాగింది. సోమవారం ఉదయం వెలుపలి ప్రాకార మండపంలో సుదర్శన నారసింహ హోమం జరిపిన అర్చకులు ఉత్సవమూర్తులను ద్వివ మనోహరంగా అలంకరించి గజ వాహనంపై వేంచేపు చేసి కల్యాణోత్సవ సేవను జరిపారు. కల్యాణ మండపంలో స్వామి, అమ్మవార్లను వేంచేపు చేసి కల్యాణ తంతును చేపట్టారు. లక్ష్మీసమేతుడైన నారసింహుడిని ఆరాధిస్తూ సుమారు గంటన్నరకు పైగా నిత్యతిరు కల్యాణ తంతును జరిపారు. తెల్లవారు జామున ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపారు. అనంతరం తిరువారాధన జరిపి, ఆరగింపు చేపట్టారు. స్వయంభూ ప్రధానాలయంలో స్వామి, అమ్మవార్లకు నిజాభిషేకం జరిపారు. స్వామివారికి తులసి సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయ స్వామికి సహస్రనామార్చన చేపట్టి భక్తులకు స్వామి, అమ్మవార్ల దర్శన భాగ్యం కల్పించారు. ప్రధానాలయ ముఖ మండపంలో శ్రీవారికి ఉదయం నుంచి సాయంత్రం వరకు పలు దఫాలుగా భక్తులకు సువర్ణపుష్పార్చన జరిపించారు. బంగారు పుష్పాలతో దేవేరులకు అర్చన చేశారు. సాయంత్రం స్వామివారికి తిరువీధి సేవ, దర్బార్‌సేవ వైభవంగా చేపట్టారు. రాత్రి స్వామివారి తిరువారాధన చేపట్టారు. పాతగుట్ట లక్ష్మీనరసింహ స్వామికి నిత్యారాధనలు వైభవంగా సాగాయి. అనుబంధ రామలింగేశ్వరస్వామి ప్రధానాలయంలో పరమశివుడు, స్ఫటికలింగేశ్వరుడికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం వైభవంగా సాగింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు దర్శనాలు కొనసాగాయి.

రామన్నపేట దవాఖానను వంద పడకలకు పెంచాలి

వైద్యారోగ్యశాఖ మంత్రి రాజనర్సింహకు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం, నాయకులు

రామన్నపేట, సెప్టెంబర్16: రామన్నపేట దవాఖానను వంద పడకలకు పెంచాలని వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను హైదరాబాద్‌లో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు వినతి పత్రం అందజేశారు. దవాఖానలో ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులు, వైద్య సిబ్బందిని భర్తీ చేయాలని కోరినట్లు తెలిపారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించి వెంటనే వైద్య, ఆరోగ్య శాఖ కమిషనర్‌తో ఫోన్‌లో మాట్లాడి అందుకు అవసరమైన నివేదికను అందజేయాలని ఆదేశించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగుల వెంకటరాజిరెడ్డి, గోదాసు పృథ్వీరాజ్, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, ఎండీ రేహాన్, ఎండీ అక్రం, నోముల ప్రవీణ్ ఉన్నారు.

మంచి పుస్తకం చదువడం అలవర్చుకోవాలి : ఏసీపీ

నవ చేతన సంచార పుస్తక ప్రదర్శనను ప్రారంభిస్తున్న ఏసీపీ మధుసూధన్ రెడ్డి

చౌటుప్పల్, సెప్టెంబర్ 16 : పుస్తకాలు విజ్ఞాన భాండాగారాలని, ప్రతి ఒక్కరూ మంచి పుస్తకం చదువడం అలవర్చుకోవాలని ఏసీపీ మధుసూధన్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో నవ చేతన సంచార పుస్తక ప్రదర్శనను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ మంచి పుస్తకం పదిమంది స్నేహితులతో సమానమన్నారు. ఎంతోమంది మేధావులు తమ విజ్ఞానాన్ని పుస్తక రూపంలో విడుదల చేస్తారని గుర్తు చేశారు. ప్రతి గ్రామంలో గ్రంథాలయం, ప్రతి ఇంట్లో పుస్తకాలు ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ మన్మథకుమార్, సీపీఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి, బచ్చనగోని గాలయ్య, పొట్ట సత్యం, కలకొండ సంజీవ, కొండూరు విప్లవ్, రామలింగం, టంగుటూరి రాములు, రొండి నర్సింహ, రెహమాన్, భాస్కర్, సుధాకర్ పాల్గొన్నారు.

భువనగిరి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలి

స్వచ్ఛభారత్ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు

భువనగిరి అర్బన్, సెప్టెంబర్ 16 : భువనగిరి పట్టణాన్ని స్వచ్ఛ పట్టణంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో సోమవారం స్వచ్ఛత వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని వార్డులను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పట్టణంలోని తడి పొడి చెత్తను వాహనాలకు అందించాలని తెలిపారు. చెత్తను ఖాళీ ప్రదేశాలలో వేయొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి.రామానుజులరెడ్డి, సిబ్బంది ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీ సంస్థాన్‌పురం మండలాధ్యక్షుడిగా శ్రీను

శ్రీనుకు నియామక పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్16 : సంస్థాన్ నారాయణపురం మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా మండలంలోని డాకు తండాకు చెందిన కరంటోతు శ్రీను నాయక్ ఎన్నికయ్యారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సోమవారం మండల కేంద్రంలో ఆయనకు నియామక పత్రం అందజేశారు. మాజీ ఎంపీపీ గుత్తా ఉమాదేవి, నాయకులు భిక్షపతి నాయక్, గుత్తా ప్రేమ్ చందర్‌రెడ్డి, మందుగుల బాలకృష్ణ పాల్గొన్నారు.

వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ

మాట్లాడుతున్న గడ్డం వెంకటేశ్

ఆలేరు టౌన్, సెప్టెంబర్ 16 : నాటి వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను బీజేపీ వక్రీకరిస్తున్నదని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశ్ అన్నారు. ఆలేరులోని ప్రజాసంఘాల కార్యాలయంలో సోమవారం డీవైఎఫ్ఐ పట్టణ మహాసభలో ఆయన మాట్లాడారు. దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం నేటితరం యువతకు తప్పుడు పద్ధతులలో చరిత్రను చూపిస్తూ మోసం చేస్తున్నదన్నారు. కేంద్రంలో నరేంద్రమోదీ ప్రభుత్వం సాయుధ రైతాంగ చరిత్రను మార్చాలని కుట్ర చేస్తుందని విమర్శించారు. ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఎంఏ ఇక్బాల్, డీవైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు చెన్న రాజేశ్, పట్టణ కార్యదర్శి బోనగిరి గణేశ్, విప్లవ కుమార్, మాదాని నవీన్, యాట సందీప్, ఆలేటి రాము, ఎండీ అఖిల్, యాసారపు ప్రసాద్, నాగరాజు, శివ కుమార్, ఎండీ బాబా నూరుద్దీన్, వినయ్, సన్నీ, భాస్కర్ పాల్గొన్నారు.

గణేశ్ శాశ్వత మండప నిర్మాణానికి విరాళం

అరూరులో గణేశ్ మండప నిర్మాణ పనులను ప్రారంభించిన నిర్మాణ దాత డీసీసీ ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి

వలిగొండ, సెప్టెంబర్16 : మండలంలోని అరూరు గ్రామంలోని పోతరాజు గుడి దగ్గర వినాయక నవరాత్రి ఉత్సవాలకు శాశ్వత గణేశ్ మండప నిర్మాణానికి ఆ గ్రామానికి చెందిన డీసీసీ ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులకు రూ.40 వేలు విరాళం అందజేశారు. నూతన గణేశ్ మండప నిర్మాణ పనులను సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బుర్ర నర్సింహ, సుక్క ముత్యాలు, సుంకిశాల పరమేశ్, పోలెపాక నర్సింహ, దామెర అంజ య్య, బుర్ర శ్రీశైలం, వేముల ఎట్టయ్య, ఎర్ర సాయి, బాలసాని శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎర్ర ఉపాళి విగ్రహ ప్రతిష్ఠకు భూమి పూజ

విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమి పూజ చేసి కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

ఆలేరు టౌన్,సెప్టెంబర్ 16 : జంబూ ద్వీప ఆదికవి, బహుజన పాటల రచయిత ఎర్ర ఉపాళి నేనే విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం యువకవి భైరపాక స్వామి అధ్యక్షతన సోమవారం జరిగింది. మండలంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల పక్కన జాతీయ రహదారి సమీపంలో వివిధ పార్టీల నాయకులు, ఉద్యమకారులు, కవులు, రచయితలు కలిసి ఆవిష్కరణలో పాల్గొని మాట్లాడారు. ఎర్ర ఉపాళి నేనే విగ్రహ ప్రతిష్ఠాపన ఆలేరులో చేయడం గర్వించదగ్గ విషయమన్నారు. రాబోయే తరానికి ఉపాళి సాహిత్యం అందించడానికి కృషి చేయాల్సిన బాధ్యత మనపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోత్కూరి ఐలయ్య, కందుల శంకర్, కందుల శ్రీకాంత్, కందుల రామన్, కౌన్సిలర్ సంగు భూపతి, బాకి ఆనందం, పరశురాములు, ఎర్ర సూర్యం, జహంగీర్, కృష్ణ, నాగరాజు, రమేశ్, బోడ శ్రీకాంత్, అజయ్ పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

పోలీసులు పట్టుకున్న పీడీఎస్ బియ్యం

వలిగొండ, సెప్టెంబర్16 : పీడీఎస్ బియ్యాన్ని టాటా ఏస్ వాహనంలో అక్రమంగా తరలిస్తుండగా స్థానిక పోలీసులు పట్టుకున్నారు. 9.5 క్వింటాళ్ల బియ్యాన్ని సీజ్ చేసి నిందితులపై కేసు నమోదు చేశారు. మండలంలోని రెడ్లరేపాక, మధిర మర్లపాడు నుంచి అక్రమంగా పీడీఎస్ బియ్యాన్ని తుర్కపల్లి మండలం మల్కాపురం గ్రామానికి చెందిన మాలోతు బాల్యా, జనగామ జిల్లా రఘునాథ్‌పల్లి మండలం లక్ష్మీతండాకు చెందిన బానోతు సునీల్ ఇద్దరు కలిసి పీడీఎస్ బియ్యాన్ని సేకరించారు. వాటిని టాటా ఏసీ వాహనంలో 18 ప్లాస్టిక్ బ్యాగుల్లో 9.5 క్వింటాళ్ల బియ్యాన్ని తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. వినియోగదారుల నుంచి తక్కువ ధరకు బియ్యం సేకరించి ప్రైవేటులో అధిక ధరకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నట్లు ఎస్ఐ యుగంధర్ తెలిపారు.

మంత్రి కోమటిరెడ్డిని కలిసిన లెప్రసీ కాలనీ వాసులు

బీబీనగర్, సెప్టెంబర్ 16 : మండల కేంద్రంలోని సుబ్రహ్మణ్యం లెప్రసీ కాలనీకి చెందిన మనియాద రమేశ్ సోమవారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని కలిసి కాలనీ సమస్యలను వివరించారు. మంత్రి సానుకూలంగా స్పందించి పరిష్కరించేలా చూస్తానని హామీ ఇచ్చినట్లు చెప్పారు. మంత్రిని కలిసిన వారిలో కాలనీ కార్యదర్శి ఆంజనేయులు, మేరీ మంగమ్మ, కిషన్‌కుమార్, పుల్లయ్య, వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

సాయుధ పోరాట చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలి

- సాయుధ పోరాటంలో సుద్దాల హన్మంతు పాత్ర గొప్పది
- సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు

గుండాల : సుద్దాల హన్మంతు స్మారక స్తూపం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు

గుండాల, సెప్టెంబర్ 16 : సాయుధ పోరాట చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా మండలంలోని సుద్దాల, మరిపడిగ గ్రామాల్లో సోమవారం సాయుధ పోరాట యోధుల స్మారక స్తూపాల వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండాల మండలంలోని సుద్దాల, మరిపడిగ తదితర గ్రామాలకు సాయుధ పోరాటానికి అనుబంధం ఉందన్నారు. నాడు సుద్దాల హన్మంతు సాయుధ పోరాటంలో భాగంగా బుర్రకథలు, పల్లెసుద్దులు, పాటలతో ప్రజలను చైతన్యం చేశారని తెలిపారు. సుద్దాల గ్రామానికి చెందిన దివంగత మాజీ ఎమ్మెల్యే గుర్రం యాదగిరి రెడ్డి ప్రజల కోసం రైతాంగ, కూలీల హక్కులపై పోరాటం చేశారని చెప్పారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆలేరు నియోజకవర్గానికి సాగునీరు అత్యవసరమన్నారు. ఆలేరు నియోజకవర్గంలో గంధమల్ల రిజర్వాయర్ ద్వారా సాగు నీరు ఇవ్వాలని, భువనగిరిలో ఇటీవల సాగునీటిపై మంత్రులు రివ్యూ పెట్టినా లాభం లేదని ఎద్దేవా చేశారు. బీర్ల అయిలయ్యకు మంచి అవకాశం వచ్చిందని, కానీ ఆయన ప్రజలకు ఉపయోగపడే పనులు చేయడం లేదని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేశ్, మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య, పడకంటి సత్యనారాయణ, కొమురయ్య, బక్కయ్య, ఆంధ్రయ్య, శ్రీను, చంద్రయ్య, స్వామి, పుల్లయ్య, స్వామి, శ్రీశైలం పాల్గొన్నారు.

తెలంగాణ సాయుధ పోరాట అమరులకు నివాళి

ఆత్మకూరు(ఎం)లో గుర్రం యాదగిరిరెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

తుర్కపల్లిలో సీపీఐ జెండా ఎగురవేస్తున్న సీపీఐ మండల కార్యదర్శి దుర్గయ్య

ఆత్మకూరు(ఎం) : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా సోమవారం సీపీఐ ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన ఎర్ర జెండాలను ఎగురవేశారు. అనంతరం మండల కేంద్రంలోని తెలంగాణ సాయుధ పోరాట యోధులైన ధర్మబిక్షం, చాకలి ఐలమ్మ, గుర్రం యాదగిరిరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు ఉప్పల ముత్యాలు, మండల కార్యదర్శి మారుపాక వెంకటేశం, సహాయ కార్యదర్శి బత్తిని నరేశ్, లింగారెడ్డి, రాములు, సత్తయ్య, దయాకర్‌రెడ్డి, మత్స్యగిరి పాల్గొన్నారు.

తుర్కపల్లి : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టుల పాత్ర ఎనలేనిదని సీపీఐ మండల కార్యదర్శి సిలువేరు దుర్గయ్య అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాల వారోత్సవాలను పురస్కరించుకొని సోమవారం మండల కేంద్రంతోపాటు ఇబ్రహీంపురం, గంధమల్ల గ్రామాల్లో ఆ పార్టీ జెండాను ఆవిష్కరించారు. నాయకులు నాగారం అంజయ్య, మహిపాల్, కలకుంట్ల సత్యనారాయణ, ఇస్తారి, కుమారస్వామి, రమేశ్, రాజు తదితరులున్నారు.

ఆర్థిక సాయం

రవి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రానికి చెందిన యువకుడు బూడిది రవి అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. అతని కుటుంబానికి కేహెచ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ అయిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కొప్పుల హరిదీప్‌రెడ్డి సహకారంతో రూ.5వేలను స్థానిక నాయకులు అందజేసి సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ యాస కవిత, బీఆర్ఎస్ జిల్లా నాయకులు భిక్షపతి, పూర్ణచందర్‌రాజు, గ్రామశాఖ అధ్యక్షులు కొరె వెంకన్న, అరుణ, రాజు, అజీమొద్దీన్, స్వామి, వెంకన్న తదితరులున్నారు.

ప్రభుత్వ విప్ సహకారంతో..

మృతుడు బూడిద రవి కుటుంబానికి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో రూ.5వేలను మాజీ సర్పంచ్ జన్నాయికొడె నగేశ్ అందజేశారు. ఆయన వెంట పీఏసీఎస్ చైర్మన్ శేఖర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి, నరసింహాచారి, మల్లేశం తదితరులున్నారు.

పోరాట యోధుల త్యాగం గొప్పది : సీపీఐ

మోత్కూరు, సెప్టెంబర్16 : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల త్యాగం గొప్పదని సీపీఐ జిల్లా నాయకుడు యానాల దామోదర్‌రెడ్డి అన్నారు. మోత్కూరు మండలంలోని ముశిపట్లలో అమరవీరుల స్తూపం వద్ద సోమవారం ఆయన నివాళి అర్పించి మాట్లాడారు. భూమి కోసం, భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం గ్రామంలోని నెర్లకంటి నర్సయ్య, మెరుగు గండయ్య, ఎరుసనపల్లి పిచ్చయ్య అవిరళంగా పోరాటం చేశారన్నారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, నెర్లకంటి సత్తయ్య, మత్స్యగిరి, చాపల అంజయ్య, బుషిపాక నర్సింహ, పులకరం మల్లేశ్, మెరుగు యాదగిరి, తాడూరి లక్ష్మీనర్సయ్య పాల్గొన్నారు.

19 నుంచి మండల స్థాయి క్రీడలు

రాజాపేట, సెప్టెంబర్ 16 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ఈ నెల 19, 20 తేదీల్లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) మండల స్థాయి క్రీడోత్సవాలను నిర్వహిస్తున్నట్లు క్రీడల ఇన్‌చార్జి పి.మధు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్, బాల బాలికల అండర్ 14, అండర్ 17 విభాగాలల్లో పోటీలు జరిపించనున్నట్లు పేర్కొన్నారు.